ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phones: Editorial—72125
Office: Three Lines—72126

Regd. No. H/SD-6 ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి : 15 సంచిక 4 * సికిందరాబాద్ 4—10—1974 శుక్రవారం * 4 పేజీలు : 18 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	6–40	8–00	8–80
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్–3 (ఆం. ప్ర.)

ఇండియాపై దాడిచేస్తే పాకిస్తాన్‌కు ఇరాన్ సహాయం చేయదని ప్రకటన

ఇందిర-షా చర్చల సమాప్తి: ప్రాంతీయ సహకార పథకంపై అంగీకారం కుదిరిన సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (పి టి ఐ)

ఇరాన్‌రాజుషా, ప్రధాని ఇందిరా గాంధీ మధ్య "చాలా ప్రాముఖ్యత" కలిగిన భావింపబడుతున్న చర్చలు నేటిరాత్రి ముగిసాయి. ఉభయదేశాల మధ్య ఆర్థికసహకారంతో సత్వర ఫలితాలు సాధించాలనే ఆత్రుత వ్యక్తం చేసారు.

ఆయనతోపాటు నాయకులు నేడిక్కడ యమునా, సాయం ఉమా జరిపిన రెండు సమావేశాలలో ఏయే అంశాలు చర్చించారో అధికారులు ఏమీ వివరించలేదు. రాజుషా పత్రికా గోష్ఠిలో మాత్రం చర్చలు వచ్చిన ఒక అంశ ఏమిటో సూచన ప్రాయంగా తెలిసినది. ఉభయదేశాలమధ్య ఆర్థిక సహకారం. హిందూ మహాసముద్ర ప్రాంతం దేశాలమధ్య ప్రాంతీయ స్థాయిలో సహకారం, భారత ఉపఖండంలో పరిస్థితి, అంతర్జాతీయ పరిణామాలు మొదలైన అంశాలు చర్చకు వచ్చాయని తెలుస్తున్నది.

సుమారు పందొమ్మిది నిండ్ల పెట్టుబడితో ఇనుపఖనిజం, అల్యూమినియం ప్లాంటులు హిందూ-ఇరాన్ సంయుక్త సంస్థలు వంటి ఆర్థిక సహకార కార్యక్రమాలపై చర్చలలో ఎంతో పురోభివృద్ధి సాధించినట్లు రాజుషా సూచన రాయబారులు చెప్పారు.

తాము ఇంతవరకు నిర్మించిన రేవులన్నిటిలోను వాణిజ్య సహకారం గూర్చి చర్చించామని, తన పథకంపట్ల అన్ని దేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ దేశాలన్నిటితోను రేవు, రోడ్డు సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని తాను ప్రతిపాదించినట్లు షా చెప్పాడు.

అమెరికా అయుధాల ఇరాన్ ద్వారా పాకిస్తాన్ చేరగలదనే భీతికి ఆస్కారం లేదని, భారత పాకిస్తాన్ దేశాలమధ్య సుస్థిర శాంతిస్థాపనే ఇరాన్ లక్ష్యమని షా చెప్పారు. భారత ఉపఖండంలో పరిస్థితులు చక్కబడ్డాయని ఆయన చెప్పారు.

భారతదేశం పాకిస్తాన్‌పై దాడిచేయదని తనకు గట్టి నమ్మకమున్నదని, ఒకవేళ పాకిస్తాన్ భారతదేశంపైన మరాయిగుణ జరిపితే తాము సహాయం చేయాలనుకుంటామని షా స్పష్టంగా చెప్పారు.

ప్రధాని ఇందిరాగాంధీ రాజుషా ఉదయం గంటసేపు అధికారిక సమావేశం జరిపారు. ఆ తరువాత ఉభయదేశాల విదేశాంగ మంత్రులు వారికి సహాయం చేసారు. ఆ తరువాత విదేశాంగ మంత్రులు సరిగా చర్చలు జరిపారు. ఆ తరువాత శ్రీ స్వరణ్‌సింగ్, రాజుషాను కలుసుకున్నారు.

రాజుషా, రాణిషాలు రేపు ఉదయం బ్రహ్మానందకు బయలుదేరి వెళతారు. రేపు సాయంత్రం ప్రధానమంత్రి గౌరవార్థం ఇచ్చే విందు ఆ తరువాత శ్రీ స్వరణ్‌సింగ్, రాజుషాను కలుసుకున్నారు.

రాజుషా, రాణిషాలు రేపు ఉదయం బ్రహ్మానందకు బయలుదేరి వెళతారు. రేపు సాయంత్రం ప్రధానమంత్రి గౌరవార్థం ఇచ్చే విందు ఆ తరువాత శ్రీ స్వరణ్‌సింగ్, రాజుషాను కలుసుకున్నారు.

వచ్చేనెల ఇరాన్ పర్యటనకు రమ్మని ప్రధాని ఇందిరాగాంధీకి ఇరాన్ సహాయమంత్రి శ్రీ ఫరూఖ్ ఆహతో ఆహ్వానం పంపారు. ఆ పర్యటనలో ఇరాన్ నుండి ఇనుపఖనిజం, అల్యూమినియం ప్లాంటులకు సంబంధించిన ఒప్పందాలు ఖరారు కావచ్చునని అంటున్నారు.

ఇరాన్ రాజు షా ఇందిరాగాంధీ మధ్య జరిగిన చర్చలు ఫలప్రదమైనవని ఇరాన్ రాయబారి ఎ. ఎ. ఎ.

పంచాంగం

శుక్రవారం-అక్టోబర్ 4

స్వస్తిశ్రీ దుందుభినామ సంవత్సరం భాద్రపద కృష్ణదశమి సాయంత్రం గం॥ 5.32 నిమిషాల వరకు తదుపరి ఏకాదశి. తరువాత రాత్రి గం॥ 11.36 నిమిషాల వరకు. తర్వాత కృత్తిక. వర్జ్యం ఉదయం గం. 8.48 నిమిషాల నుండి గం. 10.26 నిమిషాల వరకు.

దినమంతయూ పర్వ సాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారము, పొరంభమునకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ బహిరంగసభలకూ శుభము

వ్యాపార రంగము:- వెండి బంగారములు స్థిరాస్తులు, షేర్లు దర హెచ్చును. మానెలు, మానెగింజలు, పత్తి, అనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, అక్టోబర్ 4

మాటల మూటలు

గాంధీ జయంతికి క్రితం రాత్రి

ప్రధాని శ్రీమతి గాంధీ ఒక రేడియో ఇంటర్వ్యూ రూపంలో దేశానికి సందేశం ఇచ్చారు:- గాంధీజయంతి రోజున దేశంలో బహుళ ప్రదేశాలలో అధికార నాయకులు ఉత్సవాలలోపాల్గొని ప్రజలకు సందేశాలూ సలహాలూ పంచిపెట్టారు:-ఎవరికి తోచినట్లు వాళ్లు గాంధీ పేరుచెప్పి సుభాషితాలు పలికారు:- ఆ విధంగా గాంధీని స్మరించుకొనే లాంఛన ప్రాయ తతంగం ముగిసింది:- రేడియో ఇంటర్వ్యూలో ప్రధాని ముఖ్యంగా ఆహార సమస్య గురించి మాట్లాడారు:- అపీఖపీ చెబుతూ ఇలా అన్నారు:- "ఆహార ధాన్యాల్ని దాచివేసిన అందరూ తమ అక్రమనిల్వల్ని బయటకు తీసుకువస్తే మన అవసరాలకు ఇబ్బంది ఉండదనే చెప్పాలి:- వాటిని బయటకు రప్పించగలిగితే కొరత చాలా వరకూ తీరుతుంది:-" ప్రధాని చెప్పింది అక్షరాలా నిజం:- ఈ సంగతినే రెండు సంవత్సరాలనుండి పత్రికలు ఘోషిస్తూ వస్తున్నాయి:- నిష్పాక్షిక పరిశీలకులూ లోగుట్టులన్ని తెలిసిన వాళ్ళూ ఇదే సంగతి రెండు సంవత్సరాలనుండి ప్రభుత్వ దృష్టికి తెస్తూవచ్చారు:-అయినా సరే ప్రభుత్వం ఏ మాత్రం కదలిక చూపలేదు:- పరిస్థితులు చేయిదాటిపోయేవరకూ ఉపేక్షా భావం వహించింది:- తత్ఫలితంగా వ్యవహారం విషమ స్థాయికి చేరుకొని పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా మొదలైన రాష్ట్రాలలో భీకరమైన కరువు తెచ్చిపెట్టింది:- మొన్నటి ఇంటర్వ్యూలో ప్రధాని ఇకనుండి ప్రభుత్వం దృఢ దీక్షతో వ్యవహరిస్తుందనీ భారీఖూస్వాములూ వరకులూ, పదుకునంతటిని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని హెచ్చరించారు:- లేకపోతే స్మగ్లర్లకు పట్టిన గతే వీళ్ళకూ పడుతుందని స్పష్టంచేశారు:-అక్రమ నిల్వలను బయటకు లాగడంలో ప్రభుత్వానికి ప్రజలు సహకారాన్నందించాలనికోరారు:- అయితే ప్రజలెవరైనా సరే చట్టాన్ని వ్యతిరేకించి ప్రత్యక్ష చర్యలకు పూనుకోరాదని వార్నింగ్ ఇచ్చారు.

అంతవరకూ ఎవరికీ ఆక్షేపణలేదు:- ప్రజలు చట్టాలను ఉల్లంఘించి ప్రత్యక్ష చర్యలకుదిగితే ఏ ప్రభుత్వమూ సహించబోదు:- అనాచక చర్యలను అరికట్టితీరాలి:- ప్రధాని సలహా అంతవరకూ స్పష్టంగా నిర్దిష్టంగాఉంది:- అయితే ఏ పద్ధతిలో ప్రజలు ఈ విషయంలో ప్రభుత్వంతో సహకరించగలదో ప్రధాని వివరించలేదు:- అస్పష్టంగా వదిలేశారు:-అధికారులూ ఉద్యోగులూ ఒకవేళ తమకర్తవ్య నిర్వహణలో అలసభావం వహిస్తే అలాంటి దృష్టాంతాలను ప్రభుత్వదృష్టికి తీసుకు రావాలన్నారు ప్రధాని:- ఎలా తీసుకు రావడం? ఇక్కడ "ప్రభుత్వం" అనే మాటకు కచ్చితమైన నిర్వచనం ఏమిటి? అట్టడుగునున్న నాల్గవ తరగతి ఉద్యోగినుండి చిటారుకొమ్మనున్న సెక్రటరీ వరకూ, మంత్రి సర్దుని వరకూ అందరూకలిసి ప్రభుత్వం నగరాలలోనూ పట్నాలలోనూ జిల్లాల్లోనూ ప్రాంతాల్లోనూ అధికారులు అక్రమ నిల్వదారులతో లాలూచీపడుతూ ఉంటే ప్రజలు ఏం జెయ్యాలి? ఎవరితో మొరబెటుకోవాలి? పలుకుబడిలేని అర్భకులకు అధికారుల దర్శన భాగ్యమేలభించదు:- ప్రభుత్వం అనే శుభకీరులు తగిలించుకొని అధికారం చెలాయించే వ్యక్తి తహశీలార్లు, కలెక్టరు, పోలీసు సూపర్నెంటు, ఇన స్పెక్టరు ఎవరైనా గావచ్చు:- ఎక్కడికక్కడ ప్రతి ఉద్యోగీ ఒక సర్వాధికారి:-అతడిది సుగ్రీవాజ్ఞ ఉద్యోగులందరూ సత్యవంతులని ధర్మరాజులనీ ఎవరూ అనలేరు నిజానికి అత్యధికులు ప్రతిచిన్న ప్రలోభానికి లొంగిపోయి రకరకాల తృష్టలు తీర్చుకోవడానికి తహ తహ లాడుతూంటారు:- అలాంటివాళ్ల అక్రమాల్ని ప్రజలు ఎవరు దృష్టికి తీసుకు రావాలి? గాలి కబుర్లుచెప్పడం సులభం:- నిజానికి ఆహార ధాన్యాల దాచివేత అనేది బారియెత్తున ఎలా జరుగుతున్నది? స్థానిక ప్రభుత్వోద్యోగులసహాయ సహకారాలుంటే తప్ప సరుకు దాచివేత సాధ్యంకాదు:- పాలకులకు ఇవన్నీ తెలుసును:- అయినప్పటికి ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని అరికట్టాలనే అభిలాషకూడా పాలకులలో ఇంతవరకూ కనబడలేదు:- పాలకులూ ప్రభుత్వాధికారులూ కలిసి పరస్పరమైత్రితో తమ స్వప్రయోజనాలు సాధించుకొంటున్నారు:- నిజానికి ఇవాళ రాజ్యమేలుతున్నది ఐ.ఏ.యస్ ఆఫీసర్లు:- వాళ్లను సక్రమంగా నడిపించడానికిబదులు మంత్రులు అధికారులు నడిపించిన బాటలోనే నడుస్తున్నారు:- స్మగ్లర్ల గురించి సకల వివరాలూ తెలిసినా సంవత్సరాల తరబడి వాళ్లను పాలకులూ అధికారులూ ఉపేక్షించారు:-అలాగే అక్రమ నిల్వదారుల విషయంకూడా:- వాళ్ళెవరో ఉద్యోగులకూ తెలుసు పాలకులకూ తెలుసు:- ఇంత కాలమూ వాళ్లజోలికి ఎందుకు పోలేదో పాలకులు సరియైన సంజాయిషీ చెప్పగలరా? చెప్పరు, చెప్పలేరు.

నేడు కావలసింది ప్రజలకు సందేశాలివ్వడంకాదు:- అధికార పార్టీలోముందు అద్యంతం కదలికరావాలి:- అందులోని అవినీతి ప్రాకారాన జరగాలి:- మొన్న ఉమాశంకర దీక్షిత్‌గారు మద్రాసులో మాట్లాడుతూ పదవీ వ్యామోహితులకు భోగలాలసులకూ కాంగ్రెసులో చోటులేదని అన్నారు:- తొణకక్కుండా బెణకక్కుండా ప్రజలు నవ్విపోతారేమోననే ఆలోచన లేకుండా అలామాట్లాడడం ఆయనకే చెల్లింది:- కాంగ్రెసువారు స్వార్థరహితంగా ప్రజలకు సేవచేయాలని ఆయన సెలవిచ్చారు:- ప్రజలకు అలాంటి గొంతెమ్మ కోర్కెలులేవు:- పాలకులు ప్రజలకు సేవజేయనక్కరలేదు త్యాగమూర్తులూకానక్కరలేదు:- కనీస పక్షపు నీతి నిజాయితీలతో వ్యవహరించి తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తే అంతేచాలు:-బ్రిటన్ స్వాతంత్ర్యాన్ని ఇంకా సంపాదించవలసి ఉన్నదని ఆయన అన్నారు

ప్రభుత్వం రూపొందించే ప్రణాళికలు ప్రజల ప్రణాళికలు కానదే అవి విజయవంతం కావని కూడా ఆయన పేర్కొన్నారు

ఈ పొరంభోత్సవ సభకు కర్నాటక గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అధ్యక్షత వహించారు

భారత విద్యార్థి సమాఖ్యకు చెందిన వారుగా భావింపబడుతున్న కొందరు ఈ సభలో శ్రీ గిరికి, గవర్నర్ శ్రీ సుఖాడియాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

దేశవ్యాపంగా గాంధీ జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (పి.టి.ఐ)

గాంధీ మహాత్ముడికి భారతజాతి యావత్తు నివాళులు అర్పించినది.

ఆయన 105వ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని నిన్న దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సభలలో మద్య నిషేధ చట్టాలను అమలు పరచాలనీ, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు

రాజఘాట్ నగర నిన్న ఉదయం జరిగిన సభకు రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్, ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి జెట్టి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ మహాత్ముని అనుయాయులతో సహా మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించడం కోసం కొన్ని వేల మంది ప్రజలు హాజరయ్యారు

మన దేశంలో పర్యటించడానికి నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చిన ఇరాన్ రాజు దంపతులు కూడా రాజఘాట్‌ను సందర్శించి మహాత్ముని సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు

నిన్న పశ్చిమ బెంగాల్‌లో పది వేల మంది పాత కాంగ్రెస్ కార్యకర్తలు దరల పెరుగుదలను, అవినీతిని ఖండిస్తూ 12 గంటల సేపు నిరసన వ్రతాన్ని జరిపారు

బెంగుళూరు నగరంలో కూడా గాంధీ జయంత్యుత్సవం నిరసన ప్రదర్శనలతోనే జరిగినది

ప్రదర్శనలు

ధరలు తగ్గడానికి తగిన చర్యలు గైకొనాలని, జూదాలను, గురుపు పందాలను రద్దు చేయాలని, మద్య నిషేధాన్ని అమలు పరచాలని కోరుతూ నిన్న మొత్తం దర్నాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు జరిపారు.

మద్రాసులో నిన్న ఉదయం మెరీనా బీచ్‌లోని గాంధీ ప్రతిమల దగ్గరి నుండి గిండీలోని గాంధీ మండపం వరకు కాగడాల ఊరేగింపు తీశారు.

విద్యావంతులైన తివివాద యువజన ఖైదీల కోసం కలకత్తా సమీపంలో బారాసత్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కేంద్రానికి పశ్చిమ బెంగాల్ జైళ్ళ శాఖ మంత్రి నిన్న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభోత్సవం చేశారు

బీహార్‌లో జయప్రకాశ్ నారాయణ్ అధ్వర్యంలోని ఉద్యమానికి మద్దతుగా బొంబాయిలో వందమంది సర్వోదయ కార్యకర్తలు మౌన యాత్ర జరిపారు.

మహాత్ముని జయంతిని పురస్కరించుకొని బొంబాయిలో జరిగిన కొన్ని సభలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ ప్రసంగించారు. ఆయన ఈ సభలలో బీహార్ ఉద్యమాన్ని తీవ్రంగా విమర్శించారు

గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని ఆయన కాంగ్రెస్ వాదులను కోరారు.

జయప్రకాశ్ నాయకత్వంలో పూర్తి విప్లవాన్ని తీసుకురావాలని బీహార్‌లో నిన్న భారత సంఘర్ష సమితి, జన సంఘర్ష సమితి దీక్ష గైకొన్నాయి.

సబర్మతి ఆశ్రమంలో మాతం గాంధీ అనుయాయులు, కాంగ్రెస్ వాదులు ప్రార్థనా గీతాలతోను, మాలు వడకడంతోను గడిపారు

సబర్మతి ఆశ్రమంలో ప్రార్థనా గీతాలతో గాంధీ జయంత్యుత్సవ వేడుకలు జరిగాయి. గుజరాత్ గవర్నర్ శ్రీ కె కె. విశ్వనాథ్ ఈ ఆశ్రమంలో అస్పృశ్యతా నివారణ వారోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు

రాయ్‌పూర్‌లో సర్వోదయ కార్యకర్తల నిరశన వ్రతం

విరాణ చేయకుండా దేశమంతటా జైళ్ళలో ఉంచిన వ్యక్తులను తక్షణం విడుదల చేయాలని కోరుతూ నిన్న రాయ్‌పూర్‌లో ఆరుగురు సర్వోదయ కార్యకర్తలు నిరశన వ్రతం జరిపారు.

హైదరాబాద్‌లో గాంధీ జ్ఞాన మందిరం

గాంధీ మహాత్ముని జయంతి రోజున హైదరాబాద్‌లో గాంధీ జ్ఞాన మందిరానికి గాంధీ స్మారకనిధి అధ్యక్షుడు శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రారంభోత్సవం చేశారు

ఆయన మాట్లాడుతూ ఈనాడు గాంధీజీని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు

గాంధీభవన్‌లోని ప్రకాశం హాలులో ఆంధ్రప్రదేశ్ హరిజన కాంగ్రెస్ నిన్న గాంధీ జయంతి ఘనంగా జరిపినది. జయంత్యుత్సవ సభకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాదనేని వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

దాదావు రెండు వేల మంది హాజరయిన ఈ సభలో మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి హయగీవాచారి, శ్రీ రహమత్ అలీ ప్రభృతులు ప్రసంగించారు.

అంబర్‌పేట వార్డు కాంగ్రెస్ కమిటీ నిన్న ఉదయం గాంధీ జయంత్యుత్సవ సభను ఏర్పాటు చేసినది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి వెంకట నారాయణ, అర్బన్‌బ్లాకింగ్ కార్యదర్శి శ్రీ టి. వెంకటరమణయ్య ప్రసంగించారు

సిక్కిమ్‌ను భారతదేశం కబళించినదన్న చైనా ఆరోపణపై ఖండన

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 3 (పి టి ఐ)

సిక్కిమ్‌ను కబళించినట్టు, చైనా చేసిన ఆరోపణను ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో భారతదేశం దృఢంగా నిరాకరించింది. భారత సిక్కిమ్ సంబంధాలు ఐక్యరాజ్యసమితి చర్చించ వలసిన అంశం కాదని భారత ప్రతినిధి స్పష్టం చేశారు.

పరుష పదజాలంతో కూడిన చైనా ఆరోపణలకు ఎంతో హుందాగా సమాధానమిస్తూ, సిక్కిమ్‌కు ఇండియన్ యూనియన్‌తో సహా రాష్ట్ర ప్రతిపత్తి కల్పించడానికి దారి తీసిన సంఘటనలను భారతదేశ శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్. జయపాల్ వివరించారు. సిక్కిమ్ ప్రజల అభిమతాన్ని సూచించగా జరిగిన ఈ నిర్ణయం చైనీస్ ప్రతినిధి వద్దనికి అడ్డం కాకపోతే, "ప్రజాస్వామ్య పద్ధతులలో వారికి పరిచయం లేకపోవడమే కారణం కావచ్చు" అని ఆయన అన్నారు

"భారతదేశం సిక్కిమ్‌ను కబళించలేదని చేరే చెప్పనవసరంలేదు" అని ఆయన అన్నారు

గత మే 16న భారతదేశంలోపిన అణు శక్తి సాధనం ప్రేలుడు పరీక్షను చైనీస్ ప్రతినిధినిశితంగా విమర్శించారు. సిక్కిమ్‌కు సహా రాష్ట్రప్రతిపత్తి కల్పించడం భారతదేశ రాజ్యాంగ సరణి పరంగా అయన వర్ణించారు

చైనా ఆరోపణలు, వారి ప్రభావంలో భాగంగా ఆయన వర్ణించారు.

మాజీ రాష్ట్రపతి వి. వి. గిరి విజ్ఞప్తి

సమాజ శ్రేయస్సు దృష్ట్యా హోర్డర్లు, బ్లాక్ మార్కెటీర్లు తమ దగ్గర ఉన్న దొంగ నిల్వలు నన్నిటిని ప్రభుత్వానికి అప్పగించాలని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజ్ఞప్తి చేశారు

గాంధీ జయంత్యుత్సవాలలో భాగంగా నిన్న బెంగుళూరులో నగర పౌరుడ్యుద్యమాన్ని ప్రారంభిస్తూ అయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

దొంగ రవాణా వ్యాపారులపై బ్లాక్ మార్కెటీర్లపై కఠిన చర్యలు గైకొనాలని అయన అన్నారు

మనం రాజకీయ స్వాతంత్ర్యాన్ని పదేళ్ళ క్రిందటే సంపాదించినప్పటికీ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇంకా సంపాదించవలసి ఉన్నదని ఆయన అన్నారు

అమెరికావంటి ప్రజాస్వామిక దేశాలలో నాయకులు ఎలా ప్రవర్తిస్తున్నారోమనం కనీస నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉంటే అంతేచాలు:- ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నకొద్దీ పరిపాలనలో అవినీతికల్మషమూ హెచ్చుతున్నకొద్దీ పాలకులు మరింత విశృంఖలంగా వ్యవహరిస్తున్నారు:- ప్రజాస్వామ్య సంప్రదాయాలకే ఎసరు పెడుతున్నారు:- మాటల మూటలతో కాలక్షేపం చేస్తున్నారు:- ప్రజల సహనాన్ని ఇలా ఎంతకాలం పరీక్షిస్తారో మరి.

నిజామాబాదు జిల్లా పరిషత్ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, అక్టోబర్ 3

నిజామాబాదు జిలా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ కె ఆర్. రాజారెడ్డి అధ్యక్షతన శనివారంనాడు జరిగింది.

జిల్లా పరిషత్ భవన ఆవరణలో అతిథి గృహం నిర్మించుటకు 1.6 లక్షల రూపాయలు కామారెడ్డిలో "బాలసదన్" నిర్మించుటకు 60 వేల రూపాయల మంజూరి యివ్వబడింది.

శాసన మండలి సభ్యులు శ్రీ ఎ వి నారాయణరెడ్డి శ్రీమతి లలితాబాయి జిల్లా పరిషత్ తాత్కాలికులుగా ప్రమాణస్వీకారం చేశారు

ఫుట్‌బోర్డు ప్రయాణికుల వల్ల రోడ్డుప్రక్కచాటున నడుస్తున్న వ్యక్తి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ అక్టోబర్ 3

ఆర్.టి.సి. బస్సు ఫుట్‌బోర్డుపై నిలుచున్న ప్రయాణికులనెక్కి ఉదయంతొలివేళ ఫుట్‌పాత్‌పై నడచివెడుతున్న ఒక వ్యక్తి మృతికి కారణమైనారు

అంధ్రా బ్యాంక్ చౌరస్తా సమీపంలో పుతిబౌలివైపు నుండి ఆదివారం సెంట్రల్ వైపుకు నడుస్తున్న ఆర్.టి.సి. బస్సులో ఫుట్‌బోర్డుపై నిలుచుండిన ప్రయాణికులు ఫుట్‌పాత్ చివరగా నడచివెడుతున్న 62 ఏళ్ల ఒక అడ్డకేలును ఢీకొనగా అయన అతోపడికి బస్సు వెనుక చక్రాల క్రింద పడిపోయి మరణించారు.

నిన్నసాయంత్రం శాలిబండావద్ద వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనగా 18 ఏళ్ల విద్యార్థి వంగాగాయపడి అస్పత్రికి చేర్చేలోగా మరణించాడు.

స్కూటర్ ప్రమాదంలో మెడికల్ స్టోర్ యజమాని మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ అక్టోబర్ 3

సానిక మెడికల్ స్టోర్ భాగస్వామి శ్రీ కిషోర్ గత నెల 28న తేదీన స్కూటర్ ప్రమాదంలో మరణించాడు అయన రాత్రి 9 గంటలకు ఇందిరానుండి మెడికల్ స్టోర్‌కు వస్తుండగా రోడ్డు పక్క టెలిఫోను డిపార్టుమెంటు వారు తవ్వించిన గోతిలో పడిపోయారు తలకు తీవ్ర గాయాలు తగిలాయి. ఆ తరువాత ఆసుపత్రికి చేర్చారు కొద్దిసేపటికి అయన మరణించారు

ఆయన మరణంపట్ల సానుభూతి సూచకంగాపట్టణంలోనిమెడికల్ స్టోర్స్‌నన్నిటిని ఒకరోజు మూసివేశారు.

దోమకొండ సమితిని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు అక్టోబర్ 3

కామారెడ్డి తాలూకాలోని దోమకొండ సమితి ప్రాంతాన్ని కూడా వెనుకబడిన ప్రాంతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ దోమకొండ పంచాయితీ సమితి ఇటివలి ఏకగ్రీవ తీర్మానం ఆమోదించినది శాసన సభ్యుడు శ్రీ వై. సత్యనారాయణ యీ తీర్మానం ప్రతిపాదించగా శాసన మండలి సభ్యుడు శ్రీ ఎ. వి. నారాయణరెడ్డి బలపరిచారు

నిజామాబాద్‌లో గణేశ్ విగ్రహాల ఊరేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ అక్టోబర్ 3

జనరల్ గణేశ్ మండలి ఆధ్వర్యాన ఇటివల గణేశ్ ఊరేగింపు బ్రహ్మాండంగా జరిగింది 80 వేలకుపైగా ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

గుల్బాబాదినుండి ప్రారంభమైన యీ బ్రహ్మాండమైన ఊరేగింపును శ్రీ కాశీనాథ్ ముపకాల్కార్ నాయకత్వం వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కూర్చోబెట్టిన వందకుపైగా గణేశ్ విగ్రహాలకు ఊరేగింపులో చేర్చారు.

మధ్యాహ్నంఒంటిగంటకు ప్రారంభమైన ఈ ఊరేగింపు రాత్రి 9 గంటలకు హైదరాబాద్ రోడులోని నిర్ణీత ప్రదేశమునకు చేరగానే గణేశ్ మూర్తులవిసర్జన జరిగింది. పట్టణంలోని చౌరస్తాలలో స్వాగత ద్వారాలను కట్టారు.

గణేశ్ మూర్తులను ఉంచిన పెద్దరథాన్ని 25 జతల ఎద్దులు లాగినవి. ప్రధమంగా ఇక్కడి ఊరేగింపు చరిత్రలో కూడా జరిగినది

సంయుక్త గణేశ్ మండలి ఆధ్వర్యాన గాంధీగంజ్ గోలాలో 29వ తేదీన రాత్రి "గణేశ్ దర్బార్" జరిగినది జిల్లాకాంగ్రెస్ అర్‌హక్ కమిటి అధ్యక్షులు శ్రీ మాదవరావు దేశపాండే అధ్యక్షత వహించారు మంత్రి శ్రీపనర్సారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు

గత 25 సంవత్సరాలుగా జరుపుతున్న గణేశ్ ఉత్సవాల రిపోర్టును, జనరల్ గణేశ్ మండలి అధ్యక్షులు శ్రీ కాశీనాథ్ రావు ముపకాల్కార్ చదివారు

ఈసభలో శ్రీకాశీనాథ్‌రావుకు సన్మానం జరిగినది మంత్రి శ్రీనరసారెడ్డి అయనకు శాలువను బహూకరించారు కాశీనాథ్‌రావు సేవలను వక్తలు వర్ణించారు కొన్ని భజనమండలులకు గూడా బహుమతులను ఇచ్చారు.

గణేశ్ భవన నిర్మాణానికి 511 రూపాయల చందాను శ్రీమాదవరావు దేశపాండే ప్రకటించారు

జనరల్ సెక్రటరీ శ్రీమురళీధర్ అంబల్ బందని సమర్పణ చేశారు.

గుజరాత్, బీహార్ పద్ధతిలో ఢిల్లీలో ప్రజా ఉద్యమం

ఆచార్య కృపలానీ ఉద్బోధ

న్యూఢిల్లీ అక్టోబర్ 3 (పి.టి.ఐ)

ఢిల్లీలోకూడా గుజరాత్, బీహార్ పద్ధతిలో అహింసాయుత ఉద్యమం పొంగిపొరలాలని ఆచార్య జె. బి. కృపలానీ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

గుజరాత్‌లో విద్యార్థులు, ప్రజలు సత్యాగ్రహం జరిపారు. ప్రభుత్వం లొంగిరాక తప్పలేదు అటువంటిపద్ధతి మనకు బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నడుపుతున్నారు. అని ఆయన ఢిల్లీ పౌర సంరక్షణ సమితి ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాటాడుతూ అన్నారు.

మన దేశంలో ఉద్భవిస్తున్న సమస్యలకు కేంద్ర ప్రభుత్వపు అసమర్థపు పరిపాలన కారణమని గుజరాత్, బీహార్ పద్ధతి ఉద్యమాలద్వారా ఆ సమస్యల్ని పరిష్కరించడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు

పతిపక్షకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆశోక్‌మెహతా సోషలిస్టు నాయకుడు శ్రీ జార్జ్‌ఫెర్నాండెజ్, భారతీయ లోకదళ్ ప్రధానకార్యదర్శి శ్రీ పీలూమోడీ, శ్రీమతి సుచేతాకృపలానీ కూడా సభలో ప్రసంగించారు.

ఢిల్లీ నాగరిక పౌర సంరక్షణసమితి ఏర్పాటికి దోహదని సంస్థలనీ, తినను అధ్యక్షులుగా ఉండవలసిందిగా కోరారని శ్రీ కృపలానీ చెప్పారు.

ఇటివల్టాధ్యాయంలో కూడా కష్టతరమైన ఉద్యమనిర్వహణ కార్యక్రమ నహించడానికి ఎందుకు సిద్ధపడ్డారో ప్రజలు ఆలోచించాలని అయన అన్నారు

బాలుని హత్యకేసులో ఇద్దరు నిందితులకు జుడీషియల్ కస్టడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, అక్టోబర్ 3

12సం॥వయస్కుడైన కుమారుని హత్యచేసినట్లు చెప్పబడే మున్నీదేవిని ఆర్. డి యాదవ్‌ను నేరపరికొంపవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు ఎం. పద్మనాభం ముందు హాజరు పరచారు నిందితులను ఈ నెల 16వరకు జూడీషియల్ కస్టడీలో ఉంచడానికి మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

జనసంఘం నగర సివిక్ బోర్డు ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబర్ 3

మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా జనసంఘం పటారంనిమిత్తం భారతీయ జనసంఘం నగరశాఖ కార్యవర్గం ఇటివల నగర సివిక్ బోర్డును ఏర్పాటు చేసినది ఈబోర్డులో రగస్‌లాల్ విజయవర్గీయ, విధాన పరిషత్ సభ్యులు వి. రామారావు, రెబ్బా అంజయ్య, ఎల్. లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాసరావు, జగన్ మోహన్‌రెడ్డి, బహదుర్‌మల్ గుప్త ఉన్నారు.

ప్రమాదంలో మరణించిన ముగ్గురు జర్నలిస్టుల అంత్యక్రియలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3

నల్లగొండ సమీపంలో నిన్న జరిగిన దక్షిణ మధ్యరైల్వే మినీబస్ ప్రమాదంలో మరణించిన ముగ్గురు నగర జర్నలిస్టుల అంత్యక్రియలు నేడు జరిగాయి.

నిన్నటి మినీబస్ ప్రమాదంలో మరణించిన ముగ్గురుజర్నలిస్టులు టి. కృష్ణమోహనరావు (ఎ ఐ ఆర్) పి.వి. ఆనంద్ (మలయాళ మనోరమ ఆజీజ్ తెలంగాణా న్యూస్ సర్వీస్) ఈముగ్గురి భౌతిక కాయాలను నిన్నరాత్రి నగరానికి తీసుకొని వచ్చారు

రవీంద్రనగర్ తి. వెంకట్రావు సాంఘిక సంక్షేమమంత్రి భాట్టంశ్రీరామమూర్తి నగర జర్నలిస్టులు నేటి ఉదయం కృష్ణమోహనరావు ఇంటికివెళ్ళి తమ విచారాన్ని తెలియచేశారు. దోమలగూడ శ్మశాన వాటికలో కృష్ణమోహనరావు అంత్యక్రియలు జరిగాయి. అయన పెద్దసోదరుడు న్యాయవాది టి వెంకటరావు చితికి నిప్పంటించారు కృష్ణమోహనరావుకు భార్య శ్రీమతి తులగా బాలికలాజీ ఇద్దరు కూతుళ్ళు తల్లికలరు

కృష్ణమోహనరావు ప్రముఖ రచయిత ఎ ఐ ఆర్ లో చేరకపూర్వం ఆంధ్రపత్రికలో పనిచేశారు, ఆంధ్ర వారపత్రికలో ప్రవేట్ అనుపేర నగరవిశేషాలను వారం వారం వాసేవారు రాష్ట్రవర్కింగ్ జర్నలిస్టుల సంఘం మాజీకార్యదర్శి ప్రెస్ రిపోర్టర్స్ గిల్ స్థాపక సభ్యులు.

పి.వి. ఆనంద్ అంత్యక్రియలు అంబర్‌పేట శ్మశాన వాటికలో జరిగాయి. అయన పెద్దకుమారుడు సుబ్రహ్మణ్యం అంత్యక్రియలు జరిపారు.

అజీజ్ అనన క్రియలు మిశ్రీగంజ్ శ్మశాన వాటికలో జరిగాయి.

అజీజ్ కుటుంబగోడ

ఈ ప్రమాదంలో మరణించిన తెలంగాణా న్యూస్‌సర్వీస్ ప్రతినిధి అబ్దుల్ రజాక్ అజీజ్ కుటుంబం ఒకే సంవత్సరంలోనే రెండు ప్రమాదాలను ఎదుర్కొన్నది

కొన్ని నెలల క్రితం అజీజ్ అన్న కొడుకు ప్రమాదంలో మరణించాడు తల్లి ఇద్దరు సోదరులు. ఇద్దరు చెల్లెళ్ళుకల ఈకుటుంబ పోషణభారం అన్న కుటుంబభారం అజీజ్ మీదపడింది అజీజ్ (24) సాయం కళాశాలలో ఎం.ఏ చదువుతున్నాడు

ముఖ్యమంత్రి అయిన మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర ఎం. చెన్నారెడ్డి మొదలగు వారు అజీజ్ ఇంటికివచ్చి తమసంతాపాన్ని తెలియచేసి వెళ్ళారు

ఈప్రమాదంలో మరణించిన మలయాళ మనోరమ విలేకరి పి.యాదగిరి కేరళకు చెందిన అనంద్ ఐదుగురు కూతుళ్ళు ముగ్గురు కుమారులు

నగరంలో నేడు

శ్రీ "కృష్ణదేవరాయాంధ్ర" కళాపరిషత్ యంతో సాయంత్రం 5-30 గంటలకు శ్రీ చుండి జగన్నాథం వర్ధంతి ఉత్సవసభ జరుగుతుంది గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ అధ్యక్షత వహిస్తారు శ్రీయుతులు అవుల సాంబశివరావు వి సంజీవనాయుడు, పి మహేంద్రనాథ పద్మశ్రీలు పాల్గొనగలరు

సేవాసమితి కాలనీలోని రామాలయంలో రాత్రి 8గంటలకుండి 10.30 గంటల వరకు మహాభారత హరికథా కాలక్షేపం జరుగుతుంది. కథకులు శ్రీ మారి వేంకటేశ్వరశాస్త్రి

ప్రమాదంలో జర్నలిస్టుల మృతిపై సంతాప ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3

రోడు ప్రమాదంలో ముగ్గురు నగర జర్నలిస్టులు మృతిచెందిన సంఘటనపై సికిందరాబాద్ పౌరకమిటి తన ప్రగాఢ విచారాన్ని వ్యక్తంచేసింది. ఈ ప్రమాదంలో మరణించిన గాయపడినవారి కుటుంబాలకు తమ సానుభూతిని ఈకమిటీ తెలియచేసింది.

కొత్తమంత్రులు ఎస్ వెంకటరామిరెడ్డి, కె వి కేశవులు గౌరవార్థం ఈకమిటి ఏర్పాటుచేసిన సమావేశాన్ని సంపాతసూచనగా వాయిదా వేసింది.

దక్ష

మీ సమయం ఎంతో విలువైనది...
ప్రతి షాపునకు తిరిగి మేలైన వస్త్రాలను ఎంపిక చేసుకోవటానికి
మీకు తగిన సమయం వుంటే తప్ప, నేటి ఫ్యాషనులు
క్రొత్తవా లేక పాతవా అని తెలుసుకోలేరు
మీ సమస్యను పరిష్కరించటానికి జనతా బజార్
పలు రకాల డ్రెస్ మరియు డ్రెస్ మెటీరియల్స్‌ను కల్గివుంది!
సరసమైన ధరలకు ఆకర్షించే రంగులలో
మీ కిష్టమైన వస్త్రాలు లభిస్తాయి!
సింథటిక్ మరియు కాటన్
* షర్టింగులు * సూటింగులు * చీరెలు
మరియు పిల్లలకు రెడీమేడ్ వస్త్రాలు!
ప్రతిరోజూ క్రొత్త స్టాకులు వస్తున్నాయి!
నేడే ఎచ్చేయండి
janata bazzar
జనతాబజార్
—ఒక షాపింగ్ ప్యారడైజ్
బాంపల్లి స్టేషనరోడ్, హైదరాబాదు-1
మేము ఎప్పటికి గ్యారంటీ ఇవ్వగలము
పురుషులకు గ్యారంటీ టైలరింగ్ నిర్వహింపబడును.

ఆంధ్రప్రదేశ్
సచిత్ర తెలుగు మాసపత్రిక
అక్టోబరు సంచిక వెలువడింది
ఈ సంచికలో
* ఎవరీ గాంధీ?..... శ్రీ చుండి జగన్నాథం
* గాంధీ జీ కోరిన సామాజిక వ్యవస్థ...శ్రీ మాదల వీరభద్రరావు
* తెలుగు కవులు ... సహాయ నిరాకరణోద్యమం...
శ్రీ కశింకోట ప్రభాకరదేవ్
* బందరు దర్బారు "శ్వేత కిరీటధారి"శ్రీ ముట్నూరి కృష్ణారావు
... శ్రీ రావూరు వెంకట సత్యనారాయణరావు
* మంచుతెర (కథానిక)... శ్రీ కె. కె మీనన్
ఇంకా భారతం, తెలుగులో స్వీయచరిత్రలు
ఎవరికోసం, (నవల) మొదలగు సీరియల్స్
ప్రకాశం కథ బుజ్జాయి కార్టూన్ల సీరియల్
ప్రత్యేకాకర్షణ
ఆంధ్రప్రదేశ్ తెలుగు, ఉరుదు, ఇంగ్లీషు, హిందీ సంచికలకు
అన్నిచోట్లా ఏజెంటులు కావాలి
ఇంటనగరాలలో సబ్‌ఏజెంట్లు తమ కాపీలు నేరుగా సమాచార,
పౌర సంబంధశాఖ వద్ద నుండి తీసుకోవచ్చు.
డైరెక్టరు
సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాద్

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు డైరక్టర్ అఫ్ టూరిజమ్, గవర్నమెంట్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాదు వారిచే 15-10-1974వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి మరియు టెండర్లు 16.10.1974వ తేదీన ఉదయం 11.00 గంటలకు హాజరయ్యే టెండర్దార్ల సమక్షంలో డైరక్టర్ అఫ్ టూరిజమ్‌గారి చాంబరులో తెరువబడును.

హైదరాబాదు బషీర్‌బాగ్ సర్కిల్‌లో గల నం. 6-9-59/60 భవనంలో పై అంతస్తులో దిగువ సైజులలో కొయ్య పార్టిషన్ హ్యాబిట్రేషన్.

వరుస నెం.	ప్యాటర్న్ సెట్	నెం	అవసరపు పనులు
1.	20×16'	1	1 తలుపు
2.	20×9'	1	2 తలుపులు
3.	10×10'	3	ఒక పార్టిషన్‌కు ఒక తలుపు
4.	5×3'	2	3 తలుపు
5.	10×3'	1	1 తలుపు
6.	తెరచి వుంచబడిన మూడుకిటికీలకు మందమైన గాజు పానల్స్‌లో తలుపు చేయుట		

నిబంధనలు:-

1. రెక్క, పేకలు, గ్లాసు లేదా ఏక్రిలిక్ షీట్లు మరియు కూలీతోసహా రేట్లను పేర్కొనాలి
2. పై అవసరాలను పనిచేయు ఏరోజైనా ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య తనిఖీ చేసుకోవచ్చును.
3. గెలుపొందిన టెండరు ఉత్తర్వు స్వీకరించిన నాటినుండి పదిహేను రోజులలోగా పనిని అమలు చేయాలి.
4. ఈ కార్యాలయంచే ఆమోదించబడిన కమర్షియల్ 1ల్ ఎండార్స్ మెంటు పే అండ్ అకౌంట్స్ ఆఫీసు, హైదరాబాదులో సమర్పించిన బిల్లులు ఏర్పాటు చేయబడును
5. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా తిరస్కరించుటకు డైరక్టర్ అఫ్ టూరిజమ్‌కు హక్కు గలదు
6. సీలు టెండర్లను స్వయంగాగాని లేదా రిజిస్టర్డు పోస్టులోగాని డిప్యూటీ డైరెక్టర్, టూరిజమ్ డిపార్టుమెంట్ అఫ్ టూరిజమ్ ఇంటి నెం. 6-9-59/60, బషీర్‌బాగ్ సర్కిల్, హైదరాబాదు-500001 చిరునామాకు పంపాలి

డైరక్టర్ అఫ్ టూరిజమ్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
హైదరాబాదు

(DIPR & T. 605/74)

ఆర్థిక వ్యవహారాల పరిశీలనా సంఘానికి కెనడా అధ్యక్షత

వాషింగ్టన్, అక్టోబర్ 3 (రాయిటర్)

ప్రపంచ ఆర్థిక సమస్యల పరిష్కారానికై అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పరచిన ఉన్నత స్థాయి రాజకీయ కమిటీకి కెనడా నాయకత్వం వహించే అవకాశం ఉన్నది.

ఇరువదిమంది ఆర్థికమంత్రులతో ఏర్పరచిన ఈ కమిటి ప్రపంచ ఆర్థికవ్యవస్థలో అకస్మాత్తుగా ఏర్పడే అవరోధాలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుంది. 12వ మంది సభ్యులుకల అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ కమిటిని ఎర్పరచినది

ఈ కమిటికి కెనడా నాయకత్వంవహించాలనే ప్రతిపాదనను బిటిష్ ఖజానాపరదినని అమెరికా మరికొన్ని దేశాలుకూడా కెనడా నాయకత్వాన్ని బలపరచనున్నాయి

భారత ఉపఖండంలో శాంతి సాధన

ప్రధాని ఇందిరతో చర్చలు జరుపనున్నట్టు ఇరాన్‌రాజు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

భారత ఉపఖండంలో శాంతిని నాశనం చేసే వినయము ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చిస్తానని ప్రపంచదేశాన్ని మాట్లాడుతూ పాటు చర్చించడానికై ఇక్కడికి వచ్చిన ఇరాన్ రాజు షాహ్ పత్రికా విలేకరులకు తెలిపారు. ఆయన నిన్న ఇక్కడికి వచ్చారు

సుస్థిర శాంతికై స్నేహ సహకారాలను పెంపొందించడం ద్వారా భారత-పాకిస్థాన్-బంగ్లాదేశ్‌లకు సంక్షేమం చేకూరుతుందని ఇరాన్ రాజు తెలిపారు. ఈ దేశాల మధ్య శాంతి సహకారాల ఏర్పాటుకు తాము తోడ్పడగలమన్నారు

భారత ఉపఖండంలోని దేశాలు తమ సంపదలను సహజవనరులను ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి వినియోగించుకోవాలని ప్రపంచ మానవ సంక్షేమానికోసం అని ఇరాన్‌రాజు రాష్ట్రపతి ఫకరుద్దీన్ అలీ అహ్మద్‌తో జరిపిన చర్చల సందర్భంగా అన్నారు

ఇరాన్‌కు భారత ఉపఖండంలోని అన్ని దేశాలతో స్నేహ సంబంధాలు ఉన్నాయని ఈ దేశాల అభివృద్ధిని ఇరాన్ కాంక్షిస్తున్నదని ఆయన తెలిపారు.

రాష్ట్రపతి ఫకరుద్దీన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలనైనా స్నేహపూర్వక సంప్రతింపులద్వారా పరిష్కరించు కొనడమే ఇరాన్ భారత దేశాల లక్ష్యమన్నారు.

యెడపల్లి పంచాయితీ సమితి సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, అక్టోబర్ 8

యెడపల్లి పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం యెడపల్లిలో గత 27 నాడు జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ రేణుకా దాసురావు అధ్యక్షతవహించారు. రసాయనిక ఎరువులు పంపిణీని రద్దు, సమితి చేసిన అలాటుమెంటుగురించి సమావేశం సమీక్షించింది. యెడపలిసమితి పరిధిలో నున్న గ్రామాల్లో ఖరీఫ్ పంటకాలంలో 64,600 ఎకరాలలో వరి, 190 ఎకరాలలో సుంకర మొక్కజొన్న, 209 ఎకరాలలో జొన్నలు, 2,100 ఎకరాలలో పత్తి, 647 ఎకరాలలోపేడుపెనగ, 2667 ఎకరాలలో పొగాకు పంటలు వేసినట్లు సభ్యులకు తెలియపరచబడుచుంది. 62,018 సంచుల రసాయనిక ఎరువులను రైతులకు పంచినట్లు కూడా పేర్కొనబడినది.

వ్యవసాయాధికారి ఉప్పుడు డైరక్టరు, పరిశుభ్రతాధికారి అసిస్టెంటు డైరెక్టరు పై సహకారంలో పాల్గొని తమ తమ శాఖల ప్రజాపనులపై ఉపన్యసించారు

శాసనమండలి సభ్యులు శ్రీ ఎ. వి. నారాయణరెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొని నీటి సరఫరా, నిజాంసాగర్ డామ్‌లో నీటి సరఫరా గురించి ఉపన్యసించారు.

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం మహాసభ

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, అక్టోబర్ 3

నిజామాబాదులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం మహాసభ తేదీన ప్రారంభమై 1 గంటసేపు జరిగిన తరువాత మధ్యాహ్నం 1 గంటనుండి మరల పని; సాయంత్రం 7 గంటలకు ఓపెన్ గ్రౌండ్‌లో బహిరంగసభ జరుగనుందని, కన్వీనరు శ్రీ జి. శ్రీధర్ విలేకరులతో ప్రకటన చేస్తున్నారు.

యునానియా యూనివర్సిటీలో ఫ్రెంచి డిప్లొమా పరీక్షలు

హైదరాబాదు, అక్టోబర్ 3

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫ్రెంచి భాషా విభాగం ఫ్రెంచి భాషలో ఒక సంవత్సరం జూనియర్ డిప్లొమా కోర్సును నిర్వహించనున్నది.

ఈ కోర్సులో చేరగలవారు ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తులు పెట్టుకోవలసి ఉన్నది.

దీక్షిత్‌తో బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 3

దేశీయాంధ్ర శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మధ్యాహ్నం ఢిల్లీనుండి బేగంపేట విమానాశ్రయంలో అరగంట సేపు అగారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అరసు వెంకటనారాయణ ఆయనను విమానాశ్రయంలో కలుసుకుని సంభాషించారు. జరిపారు శ్రీ దీక్షిత్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు.

1974 అక్టోబరు 6వ తేదీ ఆదివారం
ఉదయం 10 గంటలకు
టూప్‌బజార్ (సయ్యద్ అబ్బాస్ లేన్)లో
ఆఖరి వేలం
స్వాధీనముతో
మా దగ్గర 2260 క. గ. విస్తీర్ణంపై గల నెం. 5-1-596వ భవనము 9 భాగాలుగా వేలం చేయబడును.
సంప్రదించండి:-
ఎస్టేట్ సేల్స్ కార్పొరేషన్
(ప్రతినిధులు)
న్యూస్పాపర్ డెక్ లాడ్జ్ లోపల,
మొఘల్‌పురా మార్కెట్
హైదరాబాదు, ఫోను: 51891
(Khan & Sons)

శ్రీ పురుషులకు శుభసూచన. పెద్ద కన్న ముందు లేక పెద్ద తరువాత ఏకు సంభవించిన నరముల బలహీనత లేక అటువ్యాధులు గమనించి

